# మినీ కథలు:

## కారూ-సైకిలూ



మహేశ్వర

ఆబిడ్స్ సెంటర్లోంచి ఓ కారు అతి వేగంగా దూసుకుపోతోంది. సుమారు రాత్రి ఎనిమిదిగంటల సమయం. కారులో భార్యా-భర్తా వున్నారు. భర్త తీసుకువెడుతున్న వేగానికి భార్యకి కంగారు పుట్టుకొస్తోంది. రెండు మూడు సార్లు స్పీడు తగ్గించమన్నా చెవికెక్క లేదతనికి. గన్ఫౌండ్రీ దగ్గర పోలీస్ యిన్స్పెక్టర్ కారు నాపాడు.

"ఎక్స్క్యూజ్‌మీ సార్....మీరు కారుని అతివేగంగా నడిపిస్తున్నారు" కారుమీద గౌరవంతో వినయంగా.

"థాంక్యూ ఫర్ యువర్ కాంప్లిమెంట్స్ యిలా నడపడమే నా హాబీ" తలను కిటికీలోంచి బయటికి పెడుతూ అతను.

"కారు లైట్లుకూడా వెలగడం లేదే.."

"మరేం కొంప మునగలేదు.. బయటున్ని తగలడ్డాయిగా."

"బ్రేక్స్ సరిగా వర్క్ చేయటంలేదనిపిస్తోంది?"

"అవును మరి కారుకొన్ననాటివి. చాలా కాలమైంది. యింకా పాడైపోకుండా వుంటాయా బుద్ధుందా....?"

"అది సరే మీ లైసెన్స్ చూపించండి ఓ సారి"

"పదేళ్ళ నుంచీ లేనిది యిప్పుడెక్కడ్నుంచి తెమ్మంటారు?"

"అంటేఒక్కసారి నాలుగు తప్పులు." కాసింత గట్టిగా అనేసరికి అతని భార్య, "ప్లీజ్ అతని మాటలు లెక్క చేయకండి. పేకాటలో డబ్బు బాగా నష్టపోయినప్పుడు బాగా తాగుతారు. తాగినప్పుడే అలా ప్రవర్తిస్తుంటారు."

కాసేపు గుడ్లప్పగించిన యిన్స్పెక్టర్, "సరే జాగ్రత్తగా వెళ్ళండి" అన్నది పూర్తికాకుండానే కారు విమానంలా దూసుకుపోయింది.. ఆ ఇన్స్పెక్టరుకి లైటు లేకుండా సైకిలు మీద వస్తున్న వ్యక్తి కనిపించాడు. చాలాసేపు బతిమాలాడు వదిలేయమని- నిష్ప్రయోజనం.

"రూల్సంటే రూల్సయ్యా. రేపు కోర్టుకొచ్చి తీసుకెళ్ళు."

"హాస్పిటల్ కెళుతున్నాను. మా అబ్బాయికి సీరియస్‌గా వుంది. కావాలంటే యిదిగో విజిటింగ్ కార్డు."

ఖాకీ బట్టలవానికి జాలి కలగలేదు. కారుకు సడలించబడిన చట్టం, సైకిలుకు గట్టిగా బిగుసుకుంది.

## అక్షయం



- వెల్లూరి సీతారాజన్న (కరాచి)

పుణ్యంకోసం కొంతమంది ఏకాదశి వుపవాసా లుంటారు. కొవ్వెక్కినవాళ్ళు డైటింగ్ చేస్తూంటారు. అజీర్ణ రోగులు అన్నాన్ని విసర్జిస్తారు.

జోగులుకూడా అప్పుడప్పుడు అన్నానికి దూరంగా వుంటాడు.

కాని జోగులు పై మూడు వర్గాలకి చెందిన మనిషి కాడు. వాడికి తిండిమీద అపారమైన ప్రేముంది. దేన్నయినా తిని హరాయించుకునే శక్తి వుంది. కాని జోగులు యాచకత్వాన్ని బ్రతుకుతెరువుగా మలుచుకున్నవాడు.

ధర్మ దేవత కుంటి నడకలు నడవడం వల్ల జోగులు పని తలక్రిందులైంది. యాచకులు పెరిగారు. ధర్మాత్ములు తగ్గారు. మంది ఎక్కువయితే మజ్జిగ పలుచబడుతుంది. ముష్టివల్ల జోగులు తండ్రి చిన్న గుడిసె సంపాదించగలిగాడు. జోగులు సంపాదించడంపోయి గుడిసెని అమ్మేశాడు. ఆదాయం బాగా లేకున్నా జోగులు కుల వృత్తిని వదల లేకున్నాడు.

జోగులు అన్నం చూసి మూడు రోజులైంది.

జోగులు నీరసంగా ఓవర్ బ్రిడ్జి క్రింద వున్న అయ్యప్ప టీ స్టాలు ముందు నిలబడి చేతిలో వున్న సత్తుగిన్నెకేసి చూశాడు. పదిపైసలు కనిపించాయి. జోగులుకి అన్నం తిన్నంత సంబరం కల్గింది. ఆ పైసలకి ఆ హోటల్లో టీ అన బడే వేడ్నీళ్ళు వస్తాయి.

రైతుని వెన్నుఎముకగా పొంగిపోయే ఆంధ్రదేశంలో ధాన్యలక్ష్మి విరగపండు

తున్నా అని సామాన్యుడి దగ్గరకి వచ్చే సరికి ప్రియంగా వుండటంవల్ల ధర్మాత్ములు యాచకులకి చిల్లర పైసలు వేయడం నేర్చుకున్నారు.

"ఏరా....టీ కావాలా?" అయ్యప్ప గర్జించి "డబ్బులున్నాయా?" అంటూ చేయి చాపాడు. అయ్యప్ప ముష్టివాళ్ళ దగ్గర ముందరే డబ్బులు వసూలుచేసి టీ ఇస్తాడు.

జోగులు టీ చప్పరించాడు. పాలు తాగిన గేదె దూడలా వుత్సాహం వచ్చింది. నాలుగడుగులు వేసేసరికి మళ్ళా ఆకలి పొలికేక పెట్టింది. దానికి జవాబు అన్నం.

ఎలావస్తుంది? ఎవరు పెడతారు? జోగులుకి భార్యా, తల్లి, నలుగురు సంతానంతో కుటుంబం వుంది. ఎవరి పొట్ట వారిది. ఒకరికోసం ఒకరు త్యాగాలు చేసుకోరు.

"ముష్టాడినమ్మా" మేడముందు నిలబడి కేకవేశాడు. గేటుదగ్గర ఓ పెద్ద బొజ్జా, చిన్న బొజ్జా మాట్లాడుకుంటున్నాయి.

"ఈసారయినా తమరు మునిసిపాలిటీని మాకు వదిలేయాలి. పదిహేనేళ్ళు ఏకఛత్రాధిపత్యంగా పరిపాలించారు. మమ్మల్ని కూడా కాస్త ఎదగనీయండి."

"మీరింకా లేగ దూడలు. తల్లి వెనుక వుండవల్సినవారు. అప్పుడే పదవు ఎందుకయ్యా! ఏం చెయ్యాలో ఏం తెలుస్తుంది."

ఈ పరిస్థితిలో జోగులు కేకవిని పెద్ద బొజ్జ బయటికి వచ్చి జోగుల్ని నాలుగు తిట్టాడు పొమ్మంటూ.

జోగులు దాబా ముందు నిలబడి కేకవేశాడు. వరండాలో సిల్కు లాల్చీ. ఖద్దరు లాల్చీ.

బాపయ్యగారూ.... మావాడు మూడో కళాసు మూడుసార్లు ఒగ్గేసినా మూడు వందల ఎకరాలకి ఓనరు. ఆడపిల్లలోళ్ళు నన్ను ఇంటికాడ కూకోనియ్యడంలేదు. అయిదు లకారాలు పడేశారంటే మూర్తాలు ఎట్టేసుకుందాం."

"నే నన్నది మీరు వినిపించుకోదలేదు.... మరో మాట సెలవియ్యండి

జోగులు కేకకి సిల్కులాల్చీ కోపించి బండబూతులు తిట్టిపొమ్మన్నాడు. జోగు పెంకుటిల్లుముందు ముష్టికి నిలబడి వేశాడు. వాకిట్లో నీలం సూటూ, ఎర్రచీ


"నిన్ను బాక్సాఫీసు తారచేసే బాధ్య నాది. ఎంకిని, అప్పలమ్మని, తాయా నేనే ఫీల్డుకి ప్రజంట్ చేశాను. నా దగ్గ రావడమే నీ అదృష్టం. నదు లోపల ఫ బెడ్‌పై నీ అందాలని ముందుగా రు చూస్తాను...."


# సువర్ణావకాశం

ఎంట్రీ ఫీజు లేదు.

రు. 1,000.00
మరియు
ఇతర ఆకర్షణీయమైన
బహుమతి

రెండవ బహుమతి
ఆల్ వరల్డ్
ట్రాన్సిస్టర్
ధర రు. 260/-



మొదటి బహుమతి
రు. 1000 నగదు

3వ బహుమతి
అమెరికన్
జార్జెట్ చీర
ధర రు. 145/-



సరియైన మాటలతో ఖాళీలు పూరించండి :

* ఇండియా రెండవ ప్రధాని ఎవరు ............ (నందా, శాస్త్రి)
* ఇండియాలో అతి పెద్దదైన స్టీలు ప్రాజెక్టు ............ (బొకారో, భిలాయ్)
* జనతాపార్టీలో ప్రసిద్ధమైన మరియు ప్రజాదరణ పొందిన నాయకుడు .................. (శేఖర్, నారాయణ్)
* ఇండియాలో అతి పెద్దదైన పేపర్ మిల్ ............ (టిటాఘర్, బిలాస్‌పూర్)
* ఇండియాలో అతిపెద్ద పారిశ్రామికవేత్త ............ (టాటా, బిర్లా)

సమాధానం కొరకు స్వంత చిరునామాగల కవరుపై ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాస్తూ 15 రోజులలోగా పంపాలి.

నిబంధనలు : బహుమతులు సగం ధరపై ఇవ్వబడును. మా సభ్యులను పెంపొందించుట కొరకు ఈ ప్రకటన ఉద్దేశ్యం. ప్రమోటర్ల తీర్మానం చివరిది మరియు చట్టబద్ధమైనది. వివాదములు ఢిల్లీ కోర్టులోనే పరిష్కరించుకోవాలి. బహుమతి గెలిచినవారు పోస్టేజి, ప్యాకింగ్ మరియు లైసెన్సు ఫీజు తమ బహుమతులకు సంబంధించి చెల్లించాలి.

మీ ఎంట్రీలు ఈ దిగువ అడ్రసుకు పంపండి. డ్రా తేదీ : 15-9-78

JYOTI EXPORTS (37) Gandhi Nagar, Delhi-110031



# బంపర్ ఆఫర్

జూన్ 1978 బహుమతులు గెలిచినవారు : దేబాషిస్ దత్తా, సంబల్‌పూర్ & మకాన్‌చంద్రా, పాట్నా ఎంట్రీ ఫీజు లేదు

బహుమతులు : వాచ్, కెమెరా, టేప్‌రికార్డర్, రికార్డ్ ప్లేయర్, ప్రెషర్ కుక్కర్ (మా అభీష్టంపై ఏదో ఒక బహుమతి.) కన్సొలేషన్ లేక మూడవ బహుమతి : సోని సూపర్ డీలక్స్ 3 బాండ్ ట్రాన్సిస్టర్ అమ్మకం ధర 135/-. ఇది అమ్మకం అభివృద్ధి పథకం.

| | | |
|---|---|---|
| 7 | 12 | 5 |
| 6 | 8 | 10 |
| 11 | 4 | 9 |

సహాయమునకు 24

నిబంధనలు 1. తెల్లకాగితంపై సమాధానం [illegible] 5 నుండి 13 వరకు గల అంకెలను [illegible] మొత్తం 27 రావలయును. 2. బహుమతి గెలిచినవారు పోస్టేజి, ప్యాకింగ్ మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. వివాదములు [illegible] జ్యూరిస్‌డిక్షన్‌లో మాత్రమే. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపండి.

ఆఖరి పోస్టింగ్ తేదీ : 24-8-78

MAYUR TRADERS (AJWV-27) ALIGARH-30.

"వదలండి బాబూ! నేను అలాంటి దాన్ని కాను."

జోగులు కేక అరణ్య రోదనమైంది. మళ్ళీ రోడ్డెక్కాడు. పన్నెండు గంటల పొద్దుదాకా తిరిగినా ఫలితం కనిపించలేదు. జోగులు నీరసంతో రోడ్డుమీద పడిపోయాడు. ట్రాఫిక్‌కి అడ్డం లేదు కనుక ఎవరూ పట్టించుకోలేదు.

మర్రిచెట్టు క్రింద అప్పుడే కారియర్ విప్పుకుంటున్న రిక్షావాడు చూశాడు. పరుగున వచ్చి నీళ్ళు చల్లాడు. జోగులుకి తెలివి వచ్చింది. జోగులుకి వచ్చిన జబ్బు ఏమిటో రిక్షావాడికి తెలుసు. తన క్యారేజి వాడి ముందు పెట్టేడు.

జోగులు సిగ్గుపడలేదు. వద్దనలేదు. గద్దలా వ్రాలాడు, ఆబగా తినేశాడు. ఆకలి తీరింది. రిక్షావాడిలో దేముడ్ని చూశాడు.

జోగులుకి తను పొద్దుట చూసిన పెద్ద బొజ్జ, లాల్చీ, సూటు గుర్తుకొచ్చారు. వారి 'ఆకలి' తెలిసింది.

తన ఆకలి క్షయం. వారి ఆకలి అక్షయం.



# ముందతను

యన్నంరెడ్డి వెంకటరెడ్డి

ఊళ్ళో పెళ్ళయితే కుక్కలకి హడావిడన్నట్లు కొత్త సినిమా వస్తే అభిమానుల హడావిడి అంతా యింతా కాదు. ఆ రోజు మొదటి టిక్కెట్టు కోసం ఆరాటపడ్డం - ముందు సీటు కోసం కక్కుర్తిపడ్డం - కళాభిమానులకు పరిపాటే!

బయట గుంపులు గుంపులుగా వున్నారు జనం మురిక్కాలవ మీది దోమల్లాగ; బుక్కింగ్ దగ్గర రెండు చేతులు పట్టే స్థలంలో ఆరు చేతులు నెట్టడానికి ప్రయత్నిస్తున్నారు, బొక్క కోసం కొట్లాడే కుక్కల్లాగ!!

టిక్కెట్ తీసుకున్నవాడు బయటపడడం మహా ఘనమయి - దారీ తెన్నూ కానరాక పద్మవ్యూహంలో చిక్కిన అభిమన్యునిలా తత్తరబోయి, బిత్తరబోయి చూశాడు.

టిక్కెట్టు తీసుకుని బయటపడ్డాడు- పంజరం నుంచి వేరయిన పక్షిలా!

ముకుందరావుకు గొంతెండిపోయింది కాబోలు. సోడా ఒకటి కొట్టించుకుని, కిళ్ళీ ఒకటి కట్టించుకుని, సిగరెట్టు ముట్టించుకుని వెళ్ళబోయాడు. ఏమనుకున్నాడో ఏమో, పరీక్షలకెళ్ళే కుర్రాడు కాపీలు సరిచూసుకున్నట్టే చూసుకుని - ఒక నిర్ధారణకు వచ్చి హాల్లోకి అడుగెట్టాడు ముకుందరావు.

రంభని చూసిన కళ్ళతో రత్తమ్మని చూస్తే ఎలా వుంటుందో వెలుతుర్లోంచి వచ్చిన ముకుందరావుకు చీకటి రత్తమ్మలా వుంది. రంభ చేజారి పోగా గత్యంతరం లేక రత్తమ్మని చూడటానికే నిశ్చయించుకున్నట్లు - వెలుతురు కనపడకపోయే సరికి కళ్ళు చీకటికి అలవాటుపడ్డాయి. ఫలితంగా, చెదురు మదురుగా కుర్చీలు కనపడ్డాయి.

గుడ్డోడిలా తడుముకుంటూ ముందుకు నడిచాడు. అలసిపోయిన కష్టజీవిలా కూలబడ్డాడు. గాలి లేక బాధపడుతున్నవాడిలా గుండెల నిండా గాలి పీల్చుకుని విడిచేడు.

రికార్డులాపి న్యూస్ మొదలేసేరు.

మాష్టారు క్లాసులోకి వచ్చినా గుసగుసలు తగ్గనట్టే సినిమా మొదలయినా రణగొణ ధ్వని, సీట్ల గొడవలూ యింకా పోలేదు.

"పొగ త్రాగరాదు" తెరమీద స్లైడు పడింది.

పొగ త్రాగని వారికి పరవాలేదు గానీ, త్రాగేవారికి "మర్చిపోయారేం?" అన్నట్టు వుంటుందా స్లైడు. అది వేయడమే తడవుగా ముకుందరావు- నోట్లోంచి పొగలు కక్కుతున్నాడు.

ముకుందరావు ముందు కూర్చున్నతను కాబోలు, సిగరెట్ అంటించుకుందుకు నిప్పును సైగల్తో అడుగుతున్నాడు. ముకుందరావు అటువంటి కుర్రకారుకు సిగరెట్ యివ్వడు. అటువంటి వాళ్ళు సిగరెట్ త్రాగకూడదనే ముకుందరావు వుద్దేశ్యం.

"కుర్రకారు చేష్టలు మరీ వెకిలిగా తయారవుతున్నాయి. ఈ బుద్ధంతా పోయే కాలానికి కాక మరి దేనికి...." తన కొడుకు.... యింతటి నవనాగరిక ప్రపంచంలో పుట్టిన తన ఇరవయ్యేళ్ళ కొడుకు.. హోటలుకైనా వెళతాడూ....తనకొడుక్కీ వీడికీ పోలికేమిటి? అసలు పెద్దవాళ్ళను నిప్పడగడానికైనా బుద్ధుండొద్దు. పైగా పెద్ద స్టైయిల్‌గా సైగ చేస్తూ అడుగుతున్నాడు. ఛి....ఛీ....వెధవ కాలం....సిగరెట్ త్రాగడం ఫ్యాషన్, జులపాలు పెంచడం ఫ్యాషన్, అమ్మాయికీ, అబ్బాయికీ తేడా కనిపెట్టకపోవడం ఈనాటి ఫ్యాషన్‌లలో గ్రేట్...." సినిమా నుంచి మళ్ళీ ఇలా సాగుతున్నాయి ముకుందరావు ఆలోచనలు.

విశ్రాంతి.

లైట్లు వెలిగాయి.

ముకుందరావు కాలరు సరిచేసుకుని కాలు ముందు కుర్చీపై పెట్టేడు. కాలు ముందతనికి తగిలింది. ముందతను వెనకకు తిరగలేదు.

ముకుందరావు ముందతనికి 'సారీ' చెప్పబోయి కోపంతో ఊగిపోయి మనిషి రెచ్చిపోయి తలమీద కొట్టేడు.

"ఎవడ్రా నువ్?" అని వెనక్కి తిరిగి "నా....న్నా...." అంటూ ఒక్క గెంతుతో బయటికి పరుగు లంకించుకున్నాడు- ముందతను

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
– శస్త్రచికిత్స
అవసరములేదు!